


# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

సోమవారం 20-10-2025 పేజీలు : 9


## దోపిడీ... బుజ్జగింపులే మోసానికి నాంది

-పశాంతి హెచ్ పి పెట్రోలు బంకులో ఆది నుంచి అదే దోపిడీ

-అధికారుల పర్యవేక్షణ లేకే ఇష్టారాజ్యం

- పైగా నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ డంబీకాలు

- నిలువునా దోపిడీ చేస్తూ...కనీస సౌకర్యాలకు తిలోదకాలు

- మాకు ఇలాగే జరిగిందని చెప్పుకుంటున్న వినియోగదారులు



5 లో..



# లాభాల పూబంతి

వరంగల్, అక్టోబరు 19 : పూల సాగుతో పలువురు రైతులు లాభాలు అర్జిస్తున్నారు. బతుకమ్మ, దసరా, దీపావళి, కార్తీకమాసం పర్వదినాలను దృష్టిలో ఉంచుకొని తక్కువ పెట్టుబడితో బంతిపూల తోటలను సాగుచేసి లాభాలు గడిస్తున్నారు.

రైతులు పండించిన పూలు కావల్సిన వారు తోటల దగ్గరకు వచ్చి తీసుకెళ్తుండగా, మరికొన్ని పూలను జిల్లా కేంద్రానికి వెళ్లి రోడ్లపై కూర్చొని విక్రయించాల్సి వ స్తోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం మండల కేంద్రాల్లో మార్కెట్ సౌకర్యం కల్పించి, రాయితీపై నారు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

## వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు- ప్రజా హామీలను మరిచిన కాంగ్రెస్


- ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డు- తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, బాకీ బిల్లులు చెల్లించకపోవడం, అభివృద్ధి పనులు నిలిపివేయడం, ప్రజలను మోసం చేయడమే ఈ ప్రభుత్వానికి చిహ్నమైందని గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ తీవ్రంగా విమర్శించారు.

మిగతా 3లో...



## ఘనంగా బిసి ప్రజాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భారత్ ఎంగేజ్మెంట్ వేడుకలు



**సంగెం,అక్టోబర్19(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర బిసి ప్రజాసంఘం అధ్యక్షుడు నాయిని భారత్ ఎంగేజ్మెంట్ వేడుకలు ఆదివారం రోజున ధర్మారంలోని అధిదేవ్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిసి ప్రజాసంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం సాంబయ్య,రాష్ట్ర కార్యదర్శి వాసం సురేష్,సంగెం మండల అధ్యక్షుడు వేల్పుల అనిల్ యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు తురాయి రజినీ,సాగరిక, డివిజన్ అధ్యక్షుడు గొంగళ్ల సాంబయ్య,చిత్తరిరజితసంజీవ్,మాజీ అధ్యక్షుడు గన్ను సంపత్,తదితరులు హాజరై ఆశీర్వాదించారు.

## సమస్యల పరిష్కారానికై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

### గణపతి

**దేవరుప్పుల అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి):**-గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ళ గణపతి రెడ్డి పిలుపునిచ్చారు. దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన 3వ మహాసభ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు ఒరిగిందేమీ లేదన్నారు. గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణతో పాటు పల్స్ పోలియో, ఓటరు నమోదు, ఎన్నికల నిర్వహణ లాంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనులు చేస్తున్నారని, ప్రజలకు కరోనా, డెంగ్యూ, మలేరియా లాంటి అంటు.వ్యాధులు ప్రభలినా, ప్రజలు అనారోగ్యాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరంతరం సేవలందిస్తున్నారని, అలాంటి కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికొదిలేస్తున్నాయని, అట్టడుగు పంచాయతీ సిబ్బందికి యూనియన్ అండగా నిలబడి అనేక ఆందోళనా–పోరాటాలు, సమ్మెలు చేసి అనేక హక్కులను సాధించి పెట్టిందని, ఐనా వారు మరెన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, పంచాయతీ సిబ్బందికి నష్టదాయకమైన, పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, జీవో నెం.51 సవరణ, కేటగిరీలను కొనసాగించడం, వేతనాలను 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకరావడం, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పర్మినెంట్, అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు ఇ.ఎస్.ఐ, పి.ఎఫ్, ఇన్సూరెన్సు సౌకర్యం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు, కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలకు స్పెషల్ స్టేటస్ ఇలాంటి అనేక సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా రాపర్తి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బస్వ రామచంద్రం, కోశాధికారి గా బత్తిని వెంకన్న, ఉపాధ్యక్షులు నారోజు రామచంద్రం, పరం జ్యోతి, సహాయ కార్యదర్శి గా సునేమొంతల యాకన్న, జిల్లా కమిటీ సభ్యులుగా సంగి కర్ణకార్, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎన్ సతీష్, కుక్కల సోమన్న, ఆంజనేయులు, జోగు కళమ్మ, యాదమ్మ, సుశీల, పద్మ, 21 మందితో కమిటీ ఎన్నుకున్నామన్నారు. ఈ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, మహాసభలో రాష్ట్ర మహిళ కన్వీనర్ పి యాదమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, ప్రజానాట్యమండలి నాయకులు వెంకటరెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ బావిని పూడ్చి స్థలాన్ని ఆక్రమించిన వారిపై గ్రామ ప్రజల ఫిర్యాదు

**- పట్టించుకోని అధికారులపై జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి**

**- ప్రజా సంఘాల డిమాండ్**



**పర్వతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం సోమరం గ్రామంలో పూడ్చిన బావి స్థలాన్ని ప్రజాసంఘాల నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్ ఆర్ఎస్పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ సోమరం గ్రామంలో ప్రభుత్వ మంచినీటి బావిని పూడ్చి అట్టి స్థలాన్ని ఆక్రమించిన వారిపై ఈనెల 12వ తేదీన గ్రామ,మండల అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై సంబంధిత జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాల క్రితం సోమరం గ్రామంలో ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం( సర్కార్) బావి తవ్వించి ఇట్టి బావిని ఏడు గోలల లోతు రాతి కట్టడంతో నిర్మించడమే కాకుండా ఆ బావి చుట్టూ ఏడూ గజాల వెడల్పుతో ప్లాట్ ఫామ్ నిర్మించడం జరిగింది. ఆ బావిలో మంచి నీటితో ప్రజలు దాహం తీర్చుకునేవారని వారు అన్నారు. గతంలో కూడా ఈ బావిని పూడ్చిన వారిపై గ్రామస్తులు అప్పటి అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ప్రభుత్వ అధికారులు వెంటనే ఇదే స్థలములో యధావిధిగా బావిని నిర్మించారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ బావిని పూడ్చి స్థలాన్ని ఆక్రమించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ సెలవు రోజున ఇట్టి బావిని పూడ్చి అట్టి స్థలాన్ని ఆక్రమించిన వారిపై గ్రామస్తులు ఫిర్యాది చేసి రోజులు గడుస్తున్న ఇంతవరకు అధికారులు వారిపై ఎలాంటి చట్టరీత్యా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న అధికారులపై ప్రభుత్వ బావి పూడ్చి స్థలాన్ని ఆక్రమించిన వారిని గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ అధికారులకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు మంద రవి, తాటికాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

14 Oct 2025 - Page 5

### మంచినీటి బావిని పూడ్చిన వారిపైన చర్యలు తీసుకోవాలి

ఎంపీడీవో, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**పర్వతగిరి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండలం సోమారం గ్రామములో మంచి నీటి సౌకర్యం కోసం గత యాభై సంవత్సరాల క్రితము బావి తవ్వించారు. బావి ఐదు గోలల లోతు నుండి రాతి కట్టడం నిర్మించారు. ఆ బావి చుట్టుగా ఆరుగజాల వెడల్పుతో పాటు ఫ్లాట్ ఫమ్ నిర్మించినారు. ఈ బావిలోని నీటిని చుట్టుప్రక్కల ప్రజలు వారి అవసరాల కోసం నాటినుండి వాడుకుంటున్నారు. గతములో ప్రభుత్వము ఈ బావిని ఒక గుంట స్థలములో వ్వడం జరిగినది,ఇట్టి బావి భూమిని ఆక్రమించుకోవలనే ఉద్దేశ్యముతో గడ్డం, పరుశరాములు, లావుడియ లచ్చునాయక్ లు కలిసి ఆదివారం సెలవు దినము కావున అధికారులు ఉండరని గమనించి దాదాపు మహ్యాహం 1:30 ని, లకు ఆ బావిని పూడ్చివేసి దాని పైన ట్రాక్టర్లతో మొరం పోసినారు, గతములో కూడ ఇదే విదముగా ఇదే బావిని కూల్చివేయగా గ్రామస్థులందరూ కలిసి బావిని తొవ్వించి యధావిధిగా రాతి కట్టడాన్ని కూడ వారితోనే నిర్మాణము చేయించి నాము. ఏలాంటి అనుమతులు లేకుండా బావిని చెడగొట్టిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని, బావిని తొవ్వించి నీరు నిపించాలని పర్వతగిరి ఎంపిడిఓ శంకర్ నాయక్, సోమారం గ్రామ పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రము ఇర్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీనివాస్ మాజీ సర్పంచ్, జంగిలి బాస్కర్ మాజీ ఉప సర్పంచ్, జంగిలి బాబు, వేమునూరి సదానందం, కుమ్మా జెల్ల రాంబాబు, సాల్లం అశోక్, ఎస్ కె అహ్మద్, యాకుబ్ పాషా, సర్దార్ పాషా, బిచ్చ చల్లా, శేఖర్, రాపాక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ సమయంలో ముందస్తు జాగ్రత్తలు, ప్రమాద నివారణ చర్యలు

**- 108- ఈఎంఎస్, (ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్)**




**పర్వతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** దీపావళి పర్వదిన సందర్భముగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ (ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్) పర్వతగిరి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. దీపావళి పండుగను దేశం మొత్తం చాలా సంతోషాల మధ్య ఆనందముగా జరుపుకుంటారు, ఇంకా దీపావళి రోజున దేశం అంత ప్రకాశిస్తుంది కాబట్టి దీపావళిని కాంతి పండుగ అంటారు. కానీ ఈ కాంతి పండుగ కొన్నిసార్లు మన నిర్లక్ష్యం,అజాగ్రత్త వలన మనకు చీకటిగా మారే ప్రమాదంవుంది. అత్యవసర కేసులువాహనసంబంధితగాయాలు, వాహనేతం గాయాలు, కాలినగాయాలు మరియువిషపూరిత/విషశాస్త్ర సంబం ధిత అత్యవసరకేసులు ప్రధానముగా పెరిగే అవకాశం వుంది. రోడ్డు ప్రమాదాలు కేవలం మద్యం సేవించి వాహనాలు నడపడం వలన మాత్రమే జరుగుతున్నాయి. వాహనేతం గాయాలకేసులు శరీరకదాడులు, విద్యుత్ షాక్ లు జరుగుతు ంటాయి.కాలినగాయాలుమరియువిషపూరితత/విషశాస్త్రసంబంధి తకేసులుపటాకులుసరైనవిధంగా నిర్వహించకపోవడం వల్ల అలెర్జీ కేసులసంఖ్యకూడా పెరిగే అవకాశం ఉంది. జాగ్రత్త, అవగాహన మరియు ముందస్తు ప్రణాళికతో ప్రతి ఒక్కరికీ సురక్షితమైనమరియు ఆనందకరమైన దీపావళిని కల్పించవచ్చు. శ్వాససంబంధిత సమస్యలు, ఆస్తమాలేదాగుండె వ్యాధులు ఉన్న వ్యక్తులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మా 108 అత్యవసర స్పందన బృందం రాష్ట్రవ్యాప్తంగా హాట్స్పాట్ ప్రాంతాల్లో అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఎప్పుడైనా (24 గంటలు) ఘటన స్థలానికి వీలైనంత త్వరగా చేరుకునేందుకు సిద్ధంగా వున్నాయి. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 108 కు కాల్ చేయండి అని బి సుధాకర్ 108ఈఎంఎస్ రాష్ట్ర హెడ్ ఆఫ్ ఆపరేషన్ వారు తెలిపారు.

**దీపావళి టపాసులు కాల్చుతున్నప్పుడు ముందు జాగ్రత్తలు:**

1) టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలి. 2) ధ్వని అధికముగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు. 3) టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా వుండే నూలు దుస్తులను ధరించాలి. 4)కాళ్లకు తప్పని సరిగా చెప్పులు ధరించవలెను. 5)చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయం పెద్దలు పక్కనే ఉండాలి. 6)కంటిఅద్దాలు మరియు మాస్క్ ధరించవలెను. 7) చేతులలో టపాసులు పేల్చకూడదు.మీరు ఏదైనా విందు ఏర్పాటు చేస్తుంటేమద్యం తాగి వాహనాలు నడపకుండా చూసుకోవాలి. ఒకవేళ తాగి ఉంటే, వారిని మీ దగ్గరే ఉండనివ్వండి. అతిథులు ఎవరు మద్యం సేవించారో గమనించి వారు ఇంటికి వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యం కలిగించండి – ఉబెర్ మరియు అలా లాంటి ప్రయాణ సౌకర్యాలను ఉపయోగించుకోండి.

**మీరు విందుకు వెళ్ళాలి అనుకున్నప్పుడు:**

1)దయచేసి మద్యం త్రాగి వాహనాలు నడుపకూడదు. 2)మీరు మద్యపానం చెయ్యాలని ఉంటే, విందు స్థలం లోనే బసచెయ్యడానికి ఏర్పాటు చేసుకోండి, లేదా ఇంటికి వెళ్ళడానికి ముందు గానే తగిన ప్రయాణసౌకర్యాన్ని ఏర్పాటుచేసుకోండి. 3)గతంలో ఈవిషయాన్ని పట్టించుకోని అనేకమంది ఈదీపావళికి మనతో లేరు.

**ప్రమాదం జరిగి కాలిన గాయాలు ఏర్పడినప్పుడు జాగ్రత్తలు:**

1)వెంటనే 108 ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారం అందించవలెను. 2) కాలిన గాయాలపైనా సాధారణ చల్లగా వుండే నీరు 10 నుండి 20 నిముషాల వరకు పోయవలెను. 3)శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పిఉంచవలెను. 4)కొబ్బరి నూనె, సిరా, లాంటి వాటిని గాయాలకు పూయకూడదు. 5) కాలిన గాయాలకు వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ పూయవలెను.

# వరంగల్ తూర్పులో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ శ్రేణులు- ప్రజా హామీలను మరిచిన కాంగ్రెస్
- ప్రతి ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డు- తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, బాకీ బిల్లులు చెల్లించకపోవడం, అభివృద్ధి పనులు నిలిపివేయడం, ప్రజలను మోసం చేయడమే ఈ ప్రభుత్వానికి చిహ్నమైందని గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ మరియు వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం 42వ డివిజన్ పరిధిలోని రంగశాయిపేట మహంకాళి దేవాలయం వద్ద నిర్వహించిన "ప్రజా హామీలను మరిచిన కాంగ్రెస్%-%ప్రతి ఇంటికి బాకీ కార్డు" కార్యక్రమంలో నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని, కాంగ్రెస్ వైఫల్యాలపై గట్టిగా నిలదీశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ ప్రజలతో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసింది. పథకాల పేరుతో వేల కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. అందుకే ప్రతి ఇంటికీ బాకీ కార్డు పంపించి ప్రజలే కాంగ్రెస్‌ను ప్రశ్నించేలా చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అవినీతి, కాంట్రాక్టులు, కమిషన్లు పరాకాష్టకు చేరాయి. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మరియు మంత్రి కొండ సురేఖ నియోజకవర్గ అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజా సమస్యలపై ఒక్క సమావేశం కూడా నిర్వహించని మంత్రి, ప్రజల కోసం కాదు కాంట్రాక్టుల కోసం పనిచేస్తున్నారు అని దుయ్యబట్టారు. వరంగల్ తూర్పు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, అభివృద్ధి సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ప్రత్యామ్నాయం. ఇప్పటివరకు 3,000 మంది కార్యకర్తలు బలంగా నిలబడ్డారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, గులాబీ జెండా ను వరంగల్ తూర్పు గడ్డపై ఎగరడం ఖాయం అని తెలిపారు. అనంతరం 42 డివిజన్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులను నన్నపునేని నరేందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు మరియు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలు మార్చే వ్యక్తి వెంకన్న కాదు

- వెంకన్నపై అనుచిత వ్యాఖ్యలు ఆపాలి! - దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగింది
- బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు




**పరకాల, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణానికి చెందిన ప్రసిద్ధ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిందని ఆ అభివృద్ధిని ఎవరు కాదన లేరని బిఆర్ఎస్ నాయకులు ఏకు సుభాష్, బొచ్చు వాసు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆలయ అభివృద్ధిలో నాలుగు పర్యాయాలు చైర్మన్ గా పని చేసి, భక్తుల మన్ననలు పొందిన వ్యక్తి. తాజాగా ఆలయానికి సంబంధించిన భూమి వ్యవహారాన్ని రాజకీయం చేస్తూ కొందరు వాస్తవాలు తెలియకపోయినా మాట్లాడే ధోరణిని ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుత చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు ఆలయ అభివృద్ధిలో తమ పాత్రను వివరించకుండా, గత చైర్మన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ అభివృద్ధిలో భాగంగా గందె వెంకటేశ్వర్లు చేసిన సేవలు పరకాల ప్రజల అందరికీ తెలుసు. ఆయన హయాంలో ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగిందని, ఆర్థికంగా గుడి దృఢంగా నిలబడిన విషయం దేవస్థానం రికార్డుల్లో స్పష్టంగా ఉంది. ప్రస్తుతం గుడికి మీరు ఎంత సహాయం చేశారో, గందె వెంకటేశ్వర్లు కుటుంబం ఎంత సేవచేసారో గుడి రికార్డులు చెబుతాయి. ఆలయానికి తోడ్పాటు ఎవరిది అనేది పత్రికా ప్రకటనలకోసం కాదు, రికార్డులు ఒకసారి పరిశీలించుకోవాలని ప్రస్తుత చైర్మన్ రాజేశ్వరరావును సూటిగా ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం పార్టీలను మార్చే వ్యక్తి వెంకటేశ్వర్లు కాదు. నోరు జాగ్రత్తగా ఉపయోగించాలని, దేవాలయ అభివృద్ధిలో భాగస్వాములపై తక్కువ మాట్లాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని, చిల్లర వ్యాఖ్యల ద్వారా మీ గౌరవాన్ని కోల్పోకూడదని హెచ్చరించారు.

# జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

-పులిగిల్లలో ఇంటింటికి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథ ప్రచారం -ఇందు జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ సభ్యులు




**నడికూడ అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో దీపావళి పండగ సందర్భంగా ప్రతి ఇంట్లో జ్ఞాన జ్యోతి వెలుగులు వెలగాలని ఉద్దేశంతో విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్నట్లు త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండలంలోని పులిగిల్ల గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ఇంటింటికి జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు దీపావళి గురించి మాట్లాడుతూ, గురువు తన జ్ఞానాగ్ని తోటి శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తారని తెలిపారు. దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతట విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తికి గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజూరాబాద్ కమిటీ అధ్యక్షులు రావుల తిరుపతి సభ్యులు సతీష్ చారి, రమేష్ చారి, కుమారస్వామి, గోపికృష్ణ, రామస్వామి, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ చారి, జ్యోతి, సరిత, చంద్రమ్మ, ప్రియాంక, పద్మ, సుమలత, దివ్య, ఆశ్రిత, అద్వితీయ, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

## కేడల ఆన్వికి "నాట్య మయూరి" అవార్డు




**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** ఆలిండియా డ్యాన్స్ అండ్ మ్యూజిక్ ఫెస్టివల్ కాంపిటీషన్ లో వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన కేడల ఆన్వి ని ప్రతిష్ఠాత్మక "నాట్య మయూరి" అవార్డు వరించింది. నృత్యాలయ నాటక కళా సొసైటీ, సిరి ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన పోటీల్లో ఆన్వి నృత్య ప్రదర్శన ఇచ్చి నాట్య గురువుల ప్రశంసలందుకున్నారు. ఈ పోటీల్లో ఆన్వి తన నాట్య గురువు ఎ.శివకుమార్ తో పాటుగా, తన తల్లిదండ్రులు కేడల అశ్విన్ డాక్టర్ అనూషతో కలిసి ఈ అవార్డును అందుకున్నారు. ఖిలా వరంగల్ పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ ల మనుమరాలైన కేడల ఆన్వి "నాట్య మయూరి" అవార్డు అందుకున్న సందర్భంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, టీచర్లతోపాటు, మున్నూరుకాపు సంఘం, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రముఖులు శు భాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన 'బండి సతీష్'



**దామెర, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):** మృతుల కుటుంబాలకు అండగా యువత రాష్ట్ర ప్రధానకార్యదర్శి తెలంగాణ ముదిరాజ్ మహాసభ,బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి సతీష్ ముదిరాజ్ నిలిచారు. దామెర మండలం ఊరుగొండ గ్రామానికి చెందిన అయిత కుమార్ గారి మాతృమూర్తి, గ్రామపంచాయతీ సఫాయి కార్మికురాలు నర్సమ్మ ఇటీవల స్వర్గస్తు రాలైనందున తెలుసుకొని ఆవిడ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కుమార్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సహకరిస్తూ 50కిలోల బియ్యం అందించేశారు. ఈ కార్యక్రమం లో పోలెపాక రమేష్, పోలెపాక రాజేందర్, పోలెపాక ప్రవీణ్, పోలెపాక సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బృందగీతాల పోటీల్లో ఓరుగల్లుకు ప్రథమ బహుమతి



**వరంగల్ సిటీ, అక్టోబర్ 19(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ కూకట్‌పల్లిలోని పివిఎం హై స్కూల్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జాతీయ బృంద గీతాల పోటీలలో బివిపి ఓరుగల్లు శాఖ రూరల్ విభాగం లో ప్రథమ బహుమతి సాధించినట్లు కార్యదర్శి కే. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 30 పాఠశాలలో అర్బన్, రూరల్ కలిపి పాల్గొన్న పోటీలలో వరంగల్ నాగార్జున ప్రైమ్ స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతి పొందారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో ప్రముఖ గాయకుడు టీ శరత్చంద్ర, బివిపి రీజనల్ సహాయ కార్యదర్శి ఈడీ నాగరాజు, రాష్ట్ర బాధ్యులు నాగేశ్వర్ గుప్తా, శివరామకృష్ణ, సదాశివరెడ్డి చేతుల మీదుగా మొమెంటోలు, సర్టిఫికెట్లు అందుకున్నారు.రాష్ట్రస్థాయిలోప్రథమబహుమతిఅందుకున్నందుకు గాను, విద్యార్థుల పాఠశాల కరస్పాండెంట్ ఏ వెంకటేశ్వర్లు, బివిపి అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్, కోశాధికారి బి వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోవిందరాజులు, అగర్వాల్, జాయింట్ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, కన్వీనర్ సభ్యులు వసంత రామారావు, వివేకానంద ప్రసాద్, జైపాల్ రెడ్డి, దామోదర్, కమల మనోహర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా జీల సురేష్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**హసన్ పర్తి అక్టోబర్-19(ప్రజాజ్యోతి):** ఎర్రగట్టుగుట్ట శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన అధ్యక్షునిగా జీల సురేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఎర్రగట్టుగుట్ట కళ్యాణ మండపంలో స్థానిక యాదవులు సమావేశమై కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులుగా దాడి చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా గంగినేని రవి కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మైలగాని వెంకటాచలం, సహకార్యదర్శిగా గూడూరు రమేష్, కోశాధికారులుగా మేకల కుమార్ యాదవ్, వేల్పుల తిరుపతి



యాదవ్, కార్యవర్గ సభ్యులుగా మారం రమేష్, ఉప్పల రఘుపతి యాదవ్, కుక్కల ప్రశాంత్ యాదవ్, నన్నెబోయిన రాజేందర్ యాదవ్, శాయబోయిన రవి కుమార్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడు జీల సురేష్ యాదవ్ మాట్లాడుతూ... యాదవుల ఐక్యత, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఉపేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్, శంకర్ యాదవ్, సదానందం యాదవ్ సహా పెద్ద సంఖ్యలో యాదవులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపుకి కృషి చేయాలి

**- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద రావు**

**దామెర, అక్టోబరు 19 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపుకి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం దామెర మండలం పసరగొండ బీజేపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన కొందరు బీజేపీ లో చేరారు. వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అక్కినపల్లి శ్రీనివాస్, మేడిపల్లి కుమారస్వామి, మంద కనకయ్య, అమ్మ మొగిలి, అన్న కొమురెల్లి, అన్న రమేష్, ఏగిత రజినికుమార్, అన్న రాజు, పెండ్యాల పరమేష్, పోతరాజు అఖిల్, మాడిశెట్టి కుమార్, పరికరాల గణేష్, గజ్జి కుమార్, అన్న పవన్, అన్న సుధాకర్, మంద బన్నీ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారికి బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మంద ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు మంద రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పొడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, మండల నాయకులు కొట్టె రమేష్, కొట్టె రాజు, ఎగిత రాజు, మంద మనోజ్ కుమార్, చెక్క సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి అక్టోబర్ 19 ప్రజా జ్యోతి:** మండలంలోని ఉకల్ గ్రామానికి చెందిన కందుకూరి రవి ,ప్రవీణ్ లు ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారి ఇంటికి వెళ్లి , పరామర్శించి,ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన కందుకూరి రవి,కందుకూరి ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్దవిశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆదివారంహైదరాబాద్ జగద్గిరిగుట్ట లో వారి ని పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో



ఫౌండేషన్ ప్రతినిధి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్ నాయుడు, కిషోర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డిని పరామర్శించిన

**చెన్నారావుపేట మండల పాత్రికేయుల కమిటీ**

**చెన్నారావుపేట అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** టిపిసిసి సభ్యులు నెక్కొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ దివంగత సుశీలమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. ఆదివారం రోజు నెక్కొండ మహేశ్వర గార్డెన్లో జరిగిన దశదినకర్మకు చెన్నారావుపేట మండల పాత్రికేయులు దివంగత సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిపిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి తో మాట్లాడి ఫార్మర్శించారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల ప్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ సుబాన్, (సామాజిక తెలంగాణ) రిపోర్టర్, మల్లాడి వీరారెడ్డి, మద్యబోయిన రమేష్ యాదవ్, కూస సుదర్శన్,



చిలుకల పెల్లి రాజు, తోగరు బుచ్చిరెడ్డి, బేతి రజాకర్, పోగుల అశోక్, కొయ్యల భాస్కర్ పాల్గొన్నారు.

# నాచారం యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**మల్హర్, అక్టోబర్ 19 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని నాచారం యూత్ కాంగ్రెస్ కమిటీని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ ఎంపిపి ఇస్నపు రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాచారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగ కోట శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులుగా దుంద్ర అనీల్, ప్రధాన కార్యదర్శిగా బండ రఘు, కార్యదర్శిగా బోయిని వెంకటేష్, కోశాధికారి గా ఇస్నపు అనీల్, అధికార ప్రతినిధిగా కన్నూరి వెంకటేష్, ప్రచార కమిటీ కన్వీనర్ గా బానోత్ మహేందర్, కార్యవర్గ సభ్యులుగా సప్పిడి రవి, పెరుక లక్ష్మణ్, దుంద్ర శ్రీకాంత్, ఇస్నపు అన్వేష్, అజయ్, యోగి అంజి సతీష్, చక్రి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మావురపు వెంకన్న, బూత్ కమిటీ అధ్యక్షులు కన్నూరి అశోక్ మాజీ ఉపసర్పంచ్ ధరవత్ శారద రవి. మాజీ వార్డు సభ్యులు తూటి దేవేందర్ గాజు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నూరి రవి, ఒర్రె వెంకటేష్, సీనయర్ నాయకులు మామిండ్ల శ్రీనివాస్, అల్లం శ్రీశైలం, బండారి చిన్న ముత్తయ్య, పెరుక రమేష్, ఇస్నపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్సాన్ పల్లి యూత్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



**మల్హర్, అక్టోబర్ 19 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, మాజీ సర్పంచ్ గూగులోత్ జగన్ నాయక్ ల ఆధ్వర్యంలో అన్సాన్ పల్లి యూత్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్సాన్ పల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కుడుముల శ్రీనివాస్ రెండో సారి ఎన్నికవగా ఉపాధ్యక్షులుగా అల్లూరి మధూకర్, ప్రధాన కార్యదర్శిగా నాంసాని కుమార్, కార్యదర్శిగా జాటోత్ సమ్మయ్య, కోశాధికారిగా కాసర్ల రమేష్, అధికార ప్రతినిధిగా భూక్యా శ్రీనివాస్, ప్రచార కమిటీ కన్వీనర్ గా బోయిని నవీన్, కార్యవర్గ సభ్యులుగా సజ్జల సురేష్, అల్లూరి రమేష్, ఇంజాపూరి శ్రీనివాస్, దూలం శ్రీనివాస్, సురేష్, రజినీకాంత్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం సులోచన, పిపిసిఎస్ డైరెక్టర్ సర్వనాయక్, మాజీ ఎంపీటీసీ భూక్య స్వప్న రఘు, బూత్ కమిటీ అధ్యక్షులు నానుమాల కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :** చీకట్లను తొలగించి వెలుగును అందించే పండుగ దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపే దీపావళి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులందరితో కలిసి జిల్లా ప్రజలందరూ సంతోషంగా సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



# దోపిడీ... బుజ్జగింపులే మోసానికి నాంది

**-పశాంతి హెచ్ పి పెట్రోలు బంకులో ఆది నుంచి అదే దోపిడీ -అధికారుల పర్యవేక్షణ లేకే ఇష్టారాజ్యం**

**- పైగా నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ డంబీకాలు**

**- నిలువునా దోపిడీ చేస్తూ...కనీస సౌకర్యాలకు తిలోదకాలు**

**- మాకు ఇలాగే జరిగిందని చెప్పుకుంటున్న వినియోగదారులు**




**మల్హార్, అక్టోబర్ 19 ప్రజాజ్యోతి :** మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో ఆది నుంచి అదే దోపిడీ అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పెట్రోలు,డీజిల్ కోసం వచ్చే వినియోగదారులను గమనించి లూటీ చేయడం.. దొరికితే అయ్యో పొరపాటు జరిగింది ఇంకోసారి ఇలా జరగదు అంటు బుకాయింపు, బుజ్జగింపులతో మభ్యపెడుతు గుట్టు చప్పుడు కాకుండా హెచ్ పి పెట్రోలు బంకు దోపిడీ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. కనీసం ఈ బంక్ లో త్రాగు నీరు, ఏయిర్ కంప్రెషర్, ఫిర్యాదు బాక్స్, తదితర నిబంధనలకు తిలోదకాలిస్తున్నారు. ఈ బంక్ ప్రారంభం నుండి సైతం ఇలాగే దోపిడీ కొనసాగితున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులు ఇంత పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేమి వల్ల ఈ తతంగం అంతా కొనసాగుతు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా.. లేక వారి కనుసన్నల్లోనే ఇది జరిగుతుందా అనేది మాత్రం తీసుకునే చర్యలతో రుజుకానున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. కాగా శనివారం తాడిచెర్ల గ్రామానికి చెందిన వినియోగదారుడు బంక్ సిబ్బంది చేసిన మోసాన్ని గమనించి గట్టిగా నిలదీయగా గన్ ట్యాపరింగ్ వ్యవహారం బట్ట బయలై పలు పత్రికల్లో ప్రచురణ కావాడంతో అనేక మంది వినియోగదారులు విశేషంగా స్పందించారు. తమకు ఇలాగే జరిగిందని సిబ్బందిని ప్రశ్నించగా బుజ్జగింపులతో సద్దుమనిగించి చేతులు దులుపుకున్నారని పలువురు తెలుపుతున్నారు. వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్న సంఘటన విషయం బయటకు రావడంతో బంకు యజమాని ఊరికి సేవా చేయాలనే దృక్పథంతో రూ కోటి రూపాయలతో బంక్ పెట్టాను. ఓ స్వచ్ఛంద సంస్థతో జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశా అని కొత్త పల్లవి ఎత్తుకోవడం కొసమెరుపు. ఏదేమైనా ఈ వ్యవహారం పై హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తిసుకోవాలని వినియోగదారులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.



# రెవెన్యూ సర్వేయర్లకు నియామక పత్రాలను అందజేసిన సీఎం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19,(ప్రజా జ్యోతి):** హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను ప్రజా ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా ఈ రోజు 3456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకొని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించాం. దీనికి పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చాం వీరిలో 3456 మంది క్షేత్రస్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారు. వీరికి నేడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందజేయడం జరిగింది. నాడు జీపీవో వ్యవస్థ, భూభారతి, సాదాబైనామాల తదతరాల విషయంలో నిర్లక్యం వహించినందున సుమారు 9.80 లక్షల దరఖాస్తులు వచ్చాయి వీటిని మన ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తోంది. చిన్న అవకతవకలు జరగకుండా, ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయకుండా ప్రజా ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని లైసెన్స్‌డు సర్వేయర్లకు మంత్రి పొంగులేటి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, లైసెన్సుడ్ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కాన్షీరామ్ పోరాట స్ఫూర్తి బిసి రిజర్వేషన్ల పెంపు సాధనకు మార్గదర్శకం

**ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు**




**ఎల్కతుర్తి 19 అక్టోబర్ (ప్రజాజ్యోతి) :**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాలు బీసీ ప్రజల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంపుదల డిమాండ్ తో అన్ని వర్గాల ప్రజలు ఉమ్మడిగా చేస్తున్న పోరాటాలు సుదీర్ఘకాలం కొనసాగి పార్లమెంటును స్తంభించే వరకు ఈ ప్రజా పోరాటం కొనసాగాలని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు ఆనాడు మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడం కోసం మాన్యశ్రీ కాన్సీరామ్ దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించి 48 రోజులపాటు ఢిల్లీ కేంద్రంగా మండల కమిషన్ సిఫార్సులు అమలు చేస్తారా లేదా ప్రధాని పీఠాన్ని ఖాళీ చేస్తారా అని నినదిస్తూ గర్జిస్తూ పార్లమెంటును స్తంభింప చేసేంతవరకు పోరాటం చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేయించారు అని అన్నారు ఈ స్ఫూర్తితోనే తెలంగాణలో సబ్బండ వర్గాలు ఉమ్మడిగా ప్రజా ఐక్య ఉద్యమాలు పార్లమెంటును స్తంభింపచేసేంతవరకు కొనసాగాలన్నారు.అన్ని రాజకీయ పార్టీల స్వార్థపూరిత కుట్రలను బీసీ ప్రజలు గమనించాలన్నారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రక్రియ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేసి దీనికి రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు బీసీలకు పెంచిన రిజర్వేషన్లు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో అమలు జరిగేలా పకడ్బందీ చట్టం చేయాలన్నారు దీనికోసం అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు సబ్బండ వర్గాలు ఉమ్మడి ఐక్య ఉద్యమాలు చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి లక్ష్యాన్ని సాధించేలా ఉద్యమాలు కొనసాగించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి




**పరకాల, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి తల్లి రేగూరి రంగమ్మ ఇటీవలే మృతిచెందగా ఆదివారం వారి దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# న్యూ సాంగ్ పోస్టర్ ఆవిష్కరించిన సోదా

**పరకాల, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** పరకాల అంబేద్కర్ సెంటర్ వద్ద చెర్రీ డ్యాన్స్ అఫీషియల్ షార్ట్ ఫిలిం వారి చిన్నగా చిన్నగా పాట పోస్టర్ ఆవిష్కరించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ, ఈ కార్యక్రమంలో ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రఘుపతి, బొచ్చు అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# సీజేఐ బి.ఆర్. గవాయ్‌పై దాడి ఘటనపై కేసు ఎందుకు నమోదు చేయడం లేదు

**- నవంబర్ 1న లక్షలాదిమందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ**

**- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**




**హసన్‌పర్తి, అక్టోబర్-19(ప్రజాజ్యోతి):** దేశ రాజధానిలోనే అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై దాడి జరిగినా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం ఆశ్చర్యకరమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు.హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టులోని కేవీఎన్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షత వహించారు.మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఁ "సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే సామాన్య దళితులకు రక్షణ ఎక్కడ?" అని ప్రశ్నించారు. దాడి జరిగి పన్నెండు రోజులు గడిచినా కేసు నమోదు చేయకపోవడం దారుణమని, అదే ఘటన ఉన్నత వర్గాలకు చెందిన జడ్జిపై జరిగి ఉంటే ఇప్పటికి చర్యలు తీసుకునేవారని విమర్శించారు.జస్టిస్ గవాయ్‌పై దాడి దళితుల గౌరవంపై దాడిగా చూస్తున్నామని, దీనిపై దేశవ్యాప్తంగా ఆత్మగౌరవ పోరాటం ప్రారంభించామని తెలిపారు. "దళితుడు ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా కులమత పీడన తప్పించడం కష్టమైపోతోందని" వ్యాఖ్యానించారు.ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని, రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి దాని వెనుక ఉన్న శక్తులను బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చీఫ్ జస్టిస్‌పై దాడి విషయంలో ప్రభుత్వం, న్యాయవ్యవస్థ ఎటువంటి నిర్లక్ష్యం చూపినా దళితులు సహించరని హెచ్చరించారు.ఈ ఘటనపై నిరసనగా నవంబర్ 1న "ఛలో హైదరాబాద్" పేరుతో లక్షలాది మంది పాల్గొనే దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దళితులు ఆత్మగౌరవంతో జీవించాలనుకుంటే ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటస్వామి మాదిగ, జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, బందారి సురేందర్ మాదిగ, బొడ్డు దయాకర్ మాదిగ, బోర్ర భిక్షపతి మాదిగ, బుర్రి సతీష్ మాదిగ, మంద రాజు మాదిగ, జె.పి. లత మాదిగ, పుల్ల శ్రీనివాస్, వెంకటరత్నం మాదిగ, జాతీయ నేత మంద కుమార్ మాదిగ, పుట్ట రవి మాదిగ, విహెచ్‌పిఎస్ నాయకుడు గోపాలరావు, ఆరెపల్లి పవన్ మాదిగ, రాజారపు భిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రైతులకు మద్దతు ధర హామీ పి ఎ సి ఎస్ కేంద్రాల్లోనే వడ్లు విక్రయించాలన్న కాంగ్రెస్ నేతల సూచన**




**తరిగొప్పుల అక్టోబర్ 19 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి పాల్గొని తరిగొప్పుల, బొత్తలపర్రె, అంకుషాపూర్, సోలిపురం గ్రామాలలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రైతులు దళారుల మోసాలకు గురికాకుండా పి ఎ సి ఎస్ కేంద్రాల్లోనే తమ వడ్లు విక్రయించి ప్రభుత్వం నిర్ధారించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. అలాగే ప్రజల పక్షాన నిలిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థులను విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పండుగ కనకయ్య సుధాకర్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య. నాయకులు పోసిరెడ్డి.ఇంద్రారెడ్డి కాల్వ రాజు దామేరా లూకా సోషల్ మీడియా నవీన్ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబాలకు సహాయం చేసిన మంచాల శ్రీకాంత్



**జఫర్ గడ్ ప్రజా జ్యోతి అక్టోబర్ 19:** సామాన్యులకు మరియు వెనుకబడిన జాతుల మేలు కొరకు కృషి చేస్తూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిరంతరం పరితపించే నాయకులు మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకుజఫర్గడ్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యం తో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి రెండు కుటుంబాలకు 150 కేజీల బియ్యం అందజేసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య కుమారుడు శ్రీకాంత్:ముదిరాజ్ సంఘం నాయకులు నీలం రాజయ్య నీలం రమేష్ తండ్రి నీలం రామచంద్రు ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించగా నేడు వారి కుటుంబాన్ని పరామర్శించిబియ్యం అందజేశారు.ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన తాటికాయల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం బియ్యం అందజేశారు. వారితోపాటుగా జఫర్గడ్-2 కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల అనిల్ కాంగ్రెస్ నాయకులు ఎండీ.హబీబ్ ఖాన్ నల్లబోయిన రాజు మామిడాల మధు సిద్ధం లింగన్న జనగాం జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మొగిలి పాక ఉదయ్ కిరణ్, కాంగ్రెస్ యూత్ నాయకులు మారపెల్లి మహేందర్ మరియు పార్టీ ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# కాళీ ప్రసాద్ పరామర్శ



**పరకాల, అక్టోబర్ 19, (ప్రజా జ్యోతి):** పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన కూరాకుల సారమ్మ, బందారి ఎల్లయ్య ఇటీవల మరణించగా ఆదివారం రోజు వారి దశదినకర్మ కార్యక్రమాలకు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్.పగడాల కాళీ ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచబోయిన బాబు యాదవ్, సీనియర్ నాయకులు బాలాజీ మురళి క్రిష్ణ, భూత్ అధ్యక్షులు వంగ బిక్షపతి, మహేందర్ రెడ్డి, గొట్టె మొగిలి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడికి నివాళులు అర్పించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎడ్ల వెంకటయ్య



**జఫర్ గడ్ ప్రజా జ్యోతి అక్టోబర్ 19:** జఫర్ గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల కనుకయ్య మరణించగా విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది, అనంతరం ఆర్థిక సహాయం చేయడం జరిగింది మరియు కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీను కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రమేష్ ఎడ్ల బిక్షపతి ఎడ్ల వెంకటస్వామి ఎడ్ల ఏశోబు ఎడ్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ప్రమాద బీమా రూ. 2 లక్షల క్లైమ్ అందజేత

**ఎల్కతుర్తి, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని దామెర గ్రామంలో పురుషుల పొదుపు సంఘం పరిధిలోని సభ్య సంఘమైన జై కిసాన్ పురుషుల పొదుపు సంఘం,2 లో సభ్యునిగా కొనసాగుతూ ప్రమాదవశాత్తు గా మరణించిన సభ్యుడు పోలు రవి మరణించగా ఆయన భార్యకు (నామినికి) ప్రమాద బీమా క్లెయిమ్ కింద రూ. 2,00,000 ఈ మొత్తాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్రీ బరిదుల రాజిరెడ్డి, సంఘ అధ్యక్షులు మద్దె అన్నయ్య, పర్యవేక్షకులు కవ్వంపల్లి మురళి, సమితి గణకులు పోలు పున్నంచందర్, సంఘ గణకులు నరిగె రాజు మరియు సంఘ పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లోకి కొత్త ఊపిరి

**ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారికీ పోటీకి గ్రీన్ సిగ్నల్**

**ముగ్గురు పిల్లలు ఉన్నా సర్పంచ్‌ఎంపీటీసీ పోటీకి అర్హులే -తెలంగాణ ప్రభుత్వం**

**స్పష్టం1995 నిబంధన ఇక అమల్లో లేదు - స్థానిక ఎన్నికల్లో అందరికీ అవకాశంపిల్లల**

**పరిమితి నిబంధన తొలగింపు అభ్యర్థుల్లో ఆనందం వెల్లివిరిసింది**




**తరిగొప్పుల, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):**ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారికి కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎటువంటి అడ్డంకి లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. 1995లో ఆ నాటి ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధన ప్రకారం ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీకి అనర్హులనే నిబంధన ఉన్నా, ప్రస్తుతం ఆ నిబంధన అమల్లో లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ ప్రకటనతో తరిగొప్పుల మండల సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డు సభ్యుల అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, "ఇప్పటి స్పష్టతతో చాలా మందికి ఉన్న అనుమానాలు తొలగిపోయాయి. ఈ నిర్ణయం వల్ల మరింత మంది ప్రజా సేవలోకి రావడానికి అవకాశం లభిస్తుంది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెయిన్బో యూత్ ఉపాధ్యక్షులు మంచినీళ్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రజా ప్రతినిధులుగా సేవ చేయాలనే ఆసక్తి ఉన్న అనేక మంది యువతకు ఇప్పుడు మార్గం సుగమమైంది. ఇది ప్రజాస్వామ్యానికి శుభపరిణామం" అని అన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని శవము లభ్యం



**పర్వతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కొంకపాక రెవిన్యూ పరిధిలోని తీగరాజు పల్లి క్రాస్ వద్ద గల ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తుతెలియని ఒక శవము గమనించిన గ్రామస్తులు పర్వతగిరి పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని బయటికి తీసి వరంగల్ ఎంజీఎం నందు భద్రపరచా మని ఎస్ ఐ ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే పర్వతగిరి ఎస్సై ఫోన్ నెంబరు 8712685242 లేదా పర్వతగిరి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 8712685028 లకు వివరాలు తెలియజేయగలరు అన్నారు.

# వనదేవతలను దర్శించుకున్న స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యులు




**తరిగొప్పుల అక్టోబర్ 19 ప్రజాజ్యోతి:**
స్నేహం కోసం ఫౌండేషన్ సభ్యులు ఈరోజు సమ్మక్క-సరాలమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫౌండేషన్ సభ్యులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఎవరికీ ఆపదలు తాల్లేదని దేవతలను ప్రార్థించారు. మండల కేంద్రం ప్రజలందరూ సల్లగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో ఫౌండేషన్ ను ఏర్పాటు చేస్తున్న సభ్యులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులు సామాజిక సేవా కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగించాలనే సంకల్పం కూడా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంకం రాజు మంచినీళ్ల హరిప్రసాద్ చింతల జైపాల్ ఎదునూరు వేణు సంపత్ శరత్ గంగారాబోయిన సంపత్ ప్రశాంత్ ఇద్దగిరి భాస్కర్ పాల్గొన్నారు.

# ఏటీఎంలా మద్యం: 'ఎనీ టైం మందు'తో నేరాలకు అవకాశం

**ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బంద్ చేయాలని మహిళా సంఘాల ఆందోళన**






**నెక్కొండ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**
?నెక్కొండ మండలంలో మద్యం విక్రయాలు అడ్డూ అదుపూ లేకుండా సాగుతున్నాయి. గ్రామాల్లో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా విస్తరించి, మందుబాబులకు ఏటీఎం (ఎనీ టైం మందు) కేంద్రాలుగా మారాయి. దీని ఫలితంగా, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా చిన్నాభిన్నమవుతున్నాయి.

**సమయపాలన కరవు: పెరిగే నేరాలుః**?ప్రధాన మద్యం దుకాణాలు మూసిన తర్వాత కూడా, తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపుల్లో మద్యం సులభంగా లభ్యం అవుతోంది. సమయపాలన పాటించని ఈ చిల్లర బెల్ట్ దుకాణాల వల్ల, నిరంతరం మద్యం లభించడం కారణంగా, మద్యానికి బానిసైన కొందరు వ్యక్తులు చోరీలు, ఇతర అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులు అధికంగా ఉండగా, వీరిలో చాలామంది తమ కష్టార్జితాన్ని మద్యానికే ధారపోస్తున్నారు.?రోజువారీ కూలీలు సంపాదించిన డబ్బునంతా మద్యానికే ఖర్చు చేయడంతో, ఇళ్లలో మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు డబ్బు లేక కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. మద్యం కారణంగా పల్లెల్లో గొడవలు, అనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని స్థానిక మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారు.

**'మామూళ్ల' మత్తులో అధికారులుః**?అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల నిర్వాహకులతో కొందరు ఎక్సైజ్ (ఆబ్కారి) అధికారులు కుమ్మక్కై, వారి అక్రమ దందాలకు మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ మద్యం విక్రయాలపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. నెలనెలా వచ్చే 'మామూళ్ల' మత్తులో వారు తులుతున్నారని, దీనిపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని ప్రజలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.?బిర్యానీ సెంటర్లు, కిరాణా దుకాణాలు, పాన్ షాపుల వద్ద అధికారుల పేర్లు చెప్పి ప్రతినెలా ముడుపులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ, అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.?కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలి.?ఇప్పటికైనా ప్రభుత్వం ఈ అక్రమ దందాను అడ్డుకోవాలని స్థానిక మహిళా సంఘాలు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బిర్యానీ సెంటర్లు, కిరాణా షాపులు, పాన్ షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించి, అక్రమంగా మద్యం నిల్వలు ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని కోరుతున్నారు.?అలాగే, ఏ వైన్ షాపుల నుండి మద్యం బెల్ట్ షాపులకు విక్రయిస్తున్నారో గుర్తించి, ప్రత్యేక ప్రణాళికతో కార్డన్ సెర్చ్‌ల ద్వారా తనిఖీలు నిర్వహించాలి. ఈ అక్రమ బెల్ట్ షాపులను తక్షణమే కట్టడి చేసి, మధ్యతరగతి కుటుంబాలలో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులను నెక్కొండ ప్రజలు మహిళా సంఘాల వారు కోరుకుంటున్నారు.

# ధాన్యం కొనుగోళ్లు కై పక్కా కార్యచరణ

**వివిధ శాఖల అధికారులకు బాధ్యతలు**

**ధాన్యం కొనుగోలు పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి) :**
ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతి సీజన్లో జిల్లా యంత్రాంగం రికార్డు సృష్టిస్తోందని అదే స్ఫూర్తితో వానాకాలం సీజన్ కి సంబంధించిన దాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పక్కాగా కార్యచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకు వచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లాలో 287 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు జరిగిన వరి కోతల ఆధారంగా కొనుగోలు కోసం వచ్చే ధాన్యాం కి అనుగుణంగా 99 కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యాయి అని మిగతావి కూడా అతి త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 592 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వాటికి సంబందించిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయడం పూర్తయిందన్నారు. ప్రతి కేంద్రం కు జిపిఓ లు అలాగే గ్రామ, మండల, డివిజన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిలో వివిధ శాఖల అధికారులను నియమించామని వీరందరు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూస్తారన్నారు. అంతే కాకుండా ధాన్యం



నాణ్యత విషయంలో టెక్నికల్ గా వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు కూడా అధికారులను నియమించామన్నారు. గన్ని బ్యాగులు,తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రైతులకు కనీసం మౌలిక వసతులు ,లోడింగ్ అన్ లోడింగ్ లో జాప్యం రాకుండా తగు రవాణా సదుపాయాలు మొదలగునవన్నీ ప్రతీ కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. ఏ రోజు కారోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వాటి వివరాలను రిజిస్టర్ లో, ట్యాబ్ లో నమోదు చేసి వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించామన్నారు. కేంద్రాల నిర్వాహకులు, పర్యవేక్షణ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా ముగిసేలా చేసి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.

## తాటికాయల లక్ష్మి కుటుంబానికి బియ్యం వితరణ



**జఫర్ గడ్ ప్రజా జ్యోతిఅక్టోబర్ 19:**
జఫర్గడ్ మండల కేంద్రంలోని వద్దేగూడెం ఎస్సి కాలనీ లో ఇటీవల మరణించిన తాటికాయల పల్ల లక్ష్మి మరణించిన వార్త తెలుసు కొని వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి సాయంగా బియ్యాన్ని అందజేసిన పట్టపురి సంతోష్ కుమార్ (దాస్). ఈ కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్ నంచర్ల యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టపురి విజయ్ గౌడ్, కాంగ్రెస్ యూత్నాయకుడు మారపెల్లి మహేందర్, మరియు బండి నరసయ్య, నర్సింగం బండ్ల రాములు యం డి ఉమేర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక భద్రకాళి దేవస్థానం

**- అమ్మవారిని దర్శించిన మఠాధిపతులు**

**- దైవసాన్నిధ్యంతో భక్తులకు ఆధ్యాత్మిక స్ఫూర్తి**

**- కొనసాగుతున్న ధర్మ ప్రచార యాత్ర**



**హనుమకొండ 19 అక్టోబర్ (ప్రజాజ్యోతి):**
పురాతన చారిత్రక క్షేత్రం వరంగల్ లోని భద్రకాళి దేవస్థానం ఆధ్యాత్మిక శక్తికి ప్రతీకగా నిలుస్తోంది. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని దత్తగిరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహామండలేశ్వర్ డా. సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. ఆదివారం అమ్మవారి దర్శించుకున్నారు.వారికి ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పీఠాధిపతులు భద్రకాళి అమ్మవారి సన్నిధిలో దేశ ప్రజల శాంతి, ఐక్యత, ధర్మాభివృద్ధి కోసంప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులకు ప్రవచనామృతాన్ని అందిస్తూ..భద్రకాళి అమ్మవారు సాక్షాత్ శక్తిస్వరూపిణి. ఆమె కృప లభిస్తే జీవితంలో ధైర్యం, జ్ఞానం, కరుణ కలుగుతాయి. భక్తులు భయం లేకుండా సత్యమార్గంలో నడవాలి. సనాతన ధర్మం నిలిచే చోటే ఆధ్యాత్మిక వెలుగు ఉంటుంది అన్నారు.భద్రకాళి అమ్మవారి ఆలయంలో మఠాధిపతుల దర్శనంతో భక్తులలో ఆనందం వెల్లివిరిసింది. భక్తులు, అధికారులు పీఠాధిపతులను దర్శించి ఆధ్యాత్మిక ఆనందం పొందారు.

## బీసీ జెఏసి బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 19**



శనివారం 18న బీసీ జెఏసి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తలపెట్టిన బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భూపాలపల్లి బీసీ జేఏసీ మహిళా అధ్యక్షురాలు మేకల రజిత అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ అన్ని కుల సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు బంద్ కు సంఘీభావం తెలిపారని అదేవిధంగా వివిధ శాఖల అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందజేశారని వారందరికీ బీసీ చేసి రుణపడి ఉంటుందని రజిత అన్నారు. రాబోయే రోజుల్లో 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన కోసం అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**

**పర్వతగిరి, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**
లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి పండుగ శుభాకాంక్షలు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిని తరిమికొట్టి వెలుగును ఆహ్వానించే ఈ పండుగ, అందరి జీవితాల్లో కొత్త



ఆశలు, ఆనందాలు, విజయాల కాంతులు నింపాలని ఆకాంక్షించారు. లక్ష్మీదేవి ఆశీస్సులతో సిరిసంపదలు, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం వెలుగులు నింపాలని కోరుతూ ఈ దీపాల పండుగను అందరూ సంతోషంగా, ఐకమత్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## కాకతీయ నంది పురస్కారం గంగు ఉపేంద్ర శర్మకు

**భక్తి, సంస్కృతి, సేవల త్రివేణిగా విలసిల్లిన అర్చక ధర్మశేఖరుడు**

**హనుమకొండ, అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి):**
రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేయి స్తంభాల ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ గంగు ఉపేంద్ర శర్మ కు కాకతీయ నంది పురస్కారం అందజేశారు.జనగామ జిల్లా స్టేషన్‌ఘన్పూర్ మండలం కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన గంగు ఉపేంద్ర శర్మ ఆగస్టు 16, 1964న ఆదర్శ దంపతులు మహాలక్ష్మి,మార్కండేయ శర్మ గార్లకు జన్మించారు. చిన్ననాటి నుంచే భక్తి భావం, వేదాభ్యాసం పట్ల ఆసక్తి కలిగిన ఆయన, 1983 నుంచి చారిత్రాత్మక వేయి స్తంభాల ఆలయంలో అర్చకునిగా, అనంతరం ప్రధాన అర్చకుడిగా విశేష సేవలందిస్తున్నారు.భక్తి, నిష్ఠ, కర్తవ్య నిబద్ధతలతో దైవ సేవను మానవ సేవగా మలచిన ఉపేంద్ర శర్మగారు 1979 తెలంగాణ అర్చక సమాఖ్య లో కీలక పాత్ర పోషించి, అర్చకుల ఐక్యతా భావనకు పునాది వేశారు.ధూపదీప నైవేద్య సమాఖ్యలో బీసీ వర్గాల అర్చకులను ప్రోత్సహించడంలోనూ, బ్రాహ్మణ సేవాసమితి ప్రధాన సారథిగా అర్చకుల హక్కుల సాధనలోనూ కృషి చేశారు.శివతత్వ భక్తుడైన ఆయన, భక్తిని ప్రాణంగా %-% సేవను సమాజ శ్రేయస్సుగా తీసుకుని ఆధ్యాత్మిక సేవలో నిత్యం తలమునకలై ఉంటారు. నృత్య కళాకారుల సాంస్కృతిక ప్రతిభను ఆలయ గర్భగృహానికి తీసుకువచ్చి కళా భక్తి సంగమానికి వేదికగా నిలిచిన ఆధ్యాత్మిక కళాశిల్పి.భక్తి, సంస్కృతి, సేవల




త్రివేణి సంగమానికి ప్రతిరూపంగా నిలిచిన ఈయనకు 31 ఏళ్ల సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకుంటున్న రోజా క్రియేషన్స్ సంస్థ కాకతీయ నంది పురస్కారం ను అందజేయడం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేష్ బాబు, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు, గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి గడ్డం వెంకన్న, పుల్లూరు మధు, తిరునగరి నరేందర్, పోలీస్ కళాజాత చేవెళ్ల రామారావు, ఆలేటి శ్యామ్, తయ్యాల శ్రీధరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సోసైటీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 19**
గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గణపురం సోసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి నాయనమ్మ పోరెడ్డి సత్యమ్మ పరమవదించగా నేడు వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు ఈకార్యక్రమంలో గండ్ర వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షులు ఏడెల్లి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్ పటేల్, దేవిశెట్టి రాంనర్సింహారావు పటేల్, జక్కుల కొమురయ్య, మొగిలి శ్రీనివాస్, ఒద్దుల లక్ష్మారెడ్డి, జన్ను సుమన్, తదితరులు



పాల్గొన్నారు.

## సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ఎనలేని కృషి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, అక్టోబర్ 19, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ రాజన్న వారి ఆధ్వర్యంలో సన్రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూలయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ వారు సన్రైజ్ హాస్పిటల్స్ వారు సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని కొనియాడారు.లయన్స్ క్లబ్ ఎన్నో విధాలుగా సామాజిక సేవ చేస్తున్నారని, వైద్య శిబిరానికి వచ్చిన వారిని పరీక్షించి వారికి తగిన మందులను అందిస్తున్నారని తెలిపారు.దేశంలో గాని రాష్ట్రంలో గాని ఎప్పుడు ఏ విపత్తు వచ్చినా లయన్స్ క్లబ్ వారు సౌజన్యం తప్పకుండా ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కృత నిశ్చయంతో ఉందని, ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీని ప్రారంభిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం జరిగిందన్నారు.